తేది:19.07.2017

ద్రావిడ విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగం, ఇంగ్లీషు విభాగం, ఎడ్యుకేషన్ విభాగం, సెనేట్ హాలులో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ల ల్యాబ్‌లను వర్శిటీ ఉపకులపతి ఆచార్య ఇ.సత్యనారాయణ ప్రారంభించారు. బుధవారం ఉదయం 10.30 గంటల నుండి ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... ఈ ల్యాబ్‌లు విద్యార్థులకు, పరిశోధక విద్యార్థులకు, అధ్యాపకులకు మరియు ఉద్యోగులకు అంతర్జాలం ద్వారా జ్ఞానసముపార్జనకు, నైపుణ్యాభివృద్ధికి ఉపయోగపడతాయన్నారు. ఈ ఆధునిక యుగంలో కంప్యూటర్లు మన జీవితంలో ఒక భాగమయిపోయిందని, దీన్ని విడదీయలేమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, అన్ని శాఖల పీఠాధిపతులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.








Vice-Chancellor Inaugurating Senate Hall




Vice-Chancellor Inaugurating English Language Laboratory



Vice-Chancellor Inaugurating Computer Science Laboratory



Vice-Chancellor Inaugurating Dept. Of Education & HRD ICT Laboratory